ప్రజాధనం వృథా

- పచ్చదనం పెంపుపై పట్టింపులేని ప్రభుత్వం
- నామ్‌కేవాస్తేగా హరితహారం
- నర్సరీలో ఉండాల్సిన మొక్కలు ఊరికి చివర వాగులో పడేశారు

నవాబుపేట, ఏప్రిల్ 20 : గత బీఆర్ఎస్ ప్రభుత్వం హరిత హారం కార్యక్రమంతో మొక్కలను నర్సరీల్లో పెంచి వాటిని వర్షాకాలం రాగానే నాటి సంరక్షించేది. అయితే నేడు అధి కారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఆ విషయాన్ని పూర్తిగా విస్మ రించగా అధికారులు కూడా పట్టింపు లేన్నట్లుగా వ్యవహరిస్తు న్నారు. వాటికి ఖర్చు చేసిన డబ్బు వృథా అవుతున్నా చూసీ చూడనట్లుగా ఉంటున్నారు. మండలంలో ఉన్న నర్సరీల్లో మొక్కలు నాటి సంరక్షించే కార్యక్రమం పేరుకు మాత్రమే అన్న ట్లుగా సంబంధిత గ్రామ పంచాయతీ కార్యదర్శులు వ్యవహరి స్తున్నారు. కొన్ని గ్రామపంచాయతీల్లో అయితే నర్సరీల్లో మొక్కలు పెరిగి చెట్లుగా మారినా పట్టించుకోవడం లేదు. మరి కొన్ని పంచాయతీల్లో అయితే పెరిగిన మొక్కలను ఊరికి దూరంగా ఎవ్వరూ చూడని స్థలంలో వాగు వంకల్లో పడేసి ఈ సంవత్సరానికి పెంచాల్సిన మొక్కలకు మళ్లీ బ్యాగులను ఏర్పా టుచేసి వాటిలో మొక్కలు పెడుతున్నారు. గతంలో పెట్టిన మొక్కలు నాటకుండా అవి పెరిగి పోగా వాటిని తీసివేసి నూత నంగా బ్యాగులను ఏర్పాటుచేసి కొత్త మొక్కలను నాటు తుంటే ప్రజాధనం వృథా అవుతున్నది. ఇలా మం డలంలోని చాలా గ్రామాల్లో జరుగుతున్నా సం బంధిత మం డల అధికారులు, పంచా యతీ కార్య దర్శు లు పట్టించుకోకపోవ డంపై స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. నర్స రీల్లో పెంచిన ప్రతి మొక్కనూ అవసరమైన చోట నాటి సం రక్షించే బాధ్యత పంచాయతీ కార్యదర్శులదే. అయినా వారు పట్టన్నట్లుగా వ్యవహరించ డం ఏమిటని సంబంధిత గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం జేస్తున్నారు. కొన్ని పంచా యతీల్లో ఏర్పాటుచేసిన నర్స రీల్లో బ్యాగులు ఏర్పాటుచేసి మొక్కలు నాటినా వాటిని పెంచాల్సినా పద్ధతులు సరిగ్గా పాటించక ఖాళీ బ్యాగులు దర్శనమిస్తున్నాయి. మండల పరిధి లోని మైతాబ్ ఖాన్ గూడ గ్రామపంచాయతీ పరిధిలో అయితే ఏకంగా ఊరికి చివర వాగులో నర్సరీలోని పెద్ద పెద్ద మొక్క లను డంపుచే శారు. స్థానికులు చూసి వాటిపై విమర్శలు జేయ డం మొదలు పెట్టారు. వాటికి అయిన ఖర్చు, శ్రమ అంత వృథా చేయడం ఏమిటని కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై మం డిపడుతున్నారు. ఇప్పటికైనా ఇలాంటి ఘటనలు చోటుచేసుకోకుండా నాటిన ప్రతి మొక్కనూ సంరక్షించి ప్రజాధనాన్ని వృథా చేయవద్దని సూచిస్తున్నారు.

మైతాబ్‌ఖాన్ గూడ గ్రామ పంచాయతీ కార్యాలయానికి కిలో మీటరు దూరన వాగు, పొదలు ఉన్న చోట బ్యాగులతో పాటు మొక్కలను పాడేసిన దృశ్యం

పరిగి, ఏప్రిల్ 20 : జాఫర్‌పల్లిలోని అర్బన్ పార్కును ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని పరిగి ఎమ్మెల్యే టి.రామ్మోహన్‌రెడ్డి సూచించారు. ఆదివారం పరిగి వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో కలిసి ఆయన జాఫర్‌పల్లిలోని అర్బన్‌పార్కులో వాకింగ్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలు వాకింగ్ చేసేందుకు వీలుగా అన్ని సదుపాయాలు కల్పిస్తామ న్నారు. చక్కటి పార్కుగా తీర్చిదిద్దుతామన్నారు.


తాండూరు, ఏప్రిల్ 20: శ్రీభావిగి భద్రేశ్వర స్వామిని దర్శించుకునేందుకు భక్తులు వేలాదిగా తరలివస్తున్నారు. ఆదివారం నాటికి లక్షకు పైగా భక్తులు జాతరకు వచ్చినట్లు నిర్వాహకులు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు కర్ణాటక, మహారాష్ట్ర తదితర ప్రాం తాల నుంచి భక్తులు తరలి వచ్చి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యే మనోహర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి, ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, ప్రభుత్వ చీఫ్‌విప్ మహేందర్‌రెడ్డి, రాష్ట్ర బీసీ కమిషన్ మాజీ మెంబర్ శుభప్రద్‌పటేల్‌తో పాటు పలువురు నేతలు, భక్తులు జాతర ఉత్సవాల్లో పాల్గొని భద్రేశ్వర స్వామికి ప్రత్యేక పూజలు చేశారు.

పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక

బొంరాస్‌పేట, ఏప్రిల్ 20: దుద్యాల మండలంలోని హకీంపేట, హస్నాబాద్ గ్రామాల్లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో వేర్వేరుగా పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని ఆది వారం నిర్వహించారు. 2007-08 విద్యా సంవత్సరంలోని పదవ తరగతి పూర్తి చేసిన 56 మంది విద్యార్థులు 17 సంవత్సరాల తరువాత కలుసుకొని ఆనాటి ఉపాధ్యాయులతో ఆత్మీ యతను పంచుకొన్నారు. ఆనాడు పాఠాలు బోధించిన ఉపాధ్యాయులను సన్మానించి వారి ఆశీర్వాదాలను అందుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసుకొన్న సహపంక్తి భోజనంలో పాలుపంచుకొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మాణిక్యప్రభు, రాజవర్ధన్‌రెడ్డి, రాజ్యలక్ష్మి, దత్తురావు, విజయ్‌కుమార్‌లతో పాటు విద్యార్థులు వెంకటయ్య, శ్రీనివాస్, కొండ య్య, సత్తయ్య, మొగులయ్య, చంద్రయ్య, నర్సింహులు, భూపాల్‌రెడ్డి, ఖలీల్, రవినాయక్, మల్లేశ్, శ్రీశైలం, విష్ణువర్ధన్, అమర్ తదితరులు పాల్గొన్నారు.

కులకచర్ల, ఏప్రిల్ 20 : మండల పరిధిలోని ముజాహిద్‌పూర్ ఉన్నత పాఠశాలలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఘనంగా నిర్వహించారు. 2005-06విద్యా సంవత్సరానికి సంబంధించిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని ఏర్పాటు చేసుకొని అలనాటి జ్ఞాపకాలను ఒక్కసారి నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు రాజూనాయక్, భాస్కర్, టీచర్ రాములు, రాజు, శ్రీను, బలరాం, జంగయ్య, శ్రీను, లాలూనాయక్, చందర్, మల్లేశ్ తదితరులు పాల్గొన్నారు

బంట్వారం, ఏప్రిల్ 20: మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్‌కు చెందిన 1999-2000 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. నాటి విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరై ఆనాటి మధుర జ్ఞాపకాలను నెమరు వేసుకున్నారు. ఇదే సందర్భంగా నాటి ఉపాధ్యాయులు రమాపతి, శ్రీనివాస్,గోపాల్, సత్యనారాయణ, బాలయ్యలను సన్మానించారు. తమ తోటి మిత్రుడు రవీందర్ మృతిచెందడంతో ఆయన కుటుంబానికి ఆర్థిక భరోసా రూ. 56వేలు పోస్టు ఆఫీస్‌లో ఫిక్స్ డిపాజిట్ చేయనున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్ర మంలో నాటి విద్యార్థులు అంజిలయ్య, వెంకట్, సంజీవరెడ్డి, బాల్‌రెడ్డి పాల్గొన్నారు.

వికారాబాద్, ఏప్రిల్ 20 : మోమిన్‌పేట మండలం మొరంగపల్లి గ్రామ శివారులో శ్రీ అనంత పద్మనాభస్వామి చిన్న పాటి దేవాలయం ఉంది. ఆలయంలో మొరంగపల్లి, మోమిన్‌పేట గ్రామాల భక్తులు సంవత్సరంలో రెండు సార్లు జాతర కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు. ఆలయ భూమిని కబ్జాచేయడంతో కొన్ని రోజుల నుంచి వివాదాస్పదంగా మారింది. విష యం తెలుసుకున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ ఆదివారం వివాదాస్పదంగా మారిన స్థలాన్ని పరిశీలించారు. భూమికి సంబంధించిన వారితో మాట్లాడి వివరాలు తెసుకున్నారు. గ్రామస్తులతో మాట్లాడి అందరి సూచనల మేరకు కమిటీని ఏర్పాటు చేయాలన్నారు.

చలో వరంగల్ పోస్టర్లు ఆవిష్కరణ

రుద్రారం గ్రామంలో పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

గట్టేపల్లి గ్రామంలో ..

ధారూరు, ఏప్రిల్ 20: ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించనున్న రజతోత్సవ సభను విజయ వంతం చేయాలని రుద్రారం, గట్టేపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు అన్నారు. ఆది వారం ధారూరు మండల పరిధిలోని రుద్రారం, గట్టేపల్లి గ్రామాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు చలో వరంగల్ వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు.

పూడూరు: ఈ నెల 27న వరంగల్‌లో జరిగే భారీ బహిరంగ సభకు బీఆర్ఎస్ శ్రేణులు తరలి వెళ్లాలని ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి యు.బుచ్చన్న ఓ ప్రకటనలో తెలి పారు. మాజీ ఎమ్మెల్యే మహేశ్‌రెడ్డి ఆదేశాల మేరకు పూడూరు మండలం నుంచి సుమారుగా 2000 మంది కార్యకర్తలు వెళ్లేందుకు కృషి చేస్తునట్లు తెలిపారు. సభకు తరలేందుకు ప్రతి గ్రామానికి ఆర్టీసీ బస్సులు పంపిస్తునట్లు తెలిపారు.

కొడంగల్, ఏప్రిల్ 20: వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకో వాలని తెలంగాణ రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ గుర్నాథ్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ప్రాథ మిక వ్యవసాయ సహకార పరిపతి సంఘం లి. హస్నాబాద్ ఆధ్వర్యంలో కొడంగల్, పెద్ద నందిగామ గ్రామంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజేశ్‌రెడ్డి, పీఏసీఎస్ అధ్యక్షుడు కటకం శివకుమార్, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు నందారం ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రవాహానికి తెగిన కాల్వలు..

■ వృథాగా పోతున్న నీరు ■ అడ్డుకట్ట వేస్తున్నా ఆగని వైనం ■ ఆందోళన వ్యక్తం చేస్తున్న గిరిజనులు

తాండూరు రూరల్, ఏప్రిల్ 20: తాండూరు మండలం, జినుగుర్తి శ్రీరాముల వారి ప్రాజెక్టు నుంచి నీరు వృథాగా పోతున్నది. ఇరిగేషన్ అధికారులు శనివారం సాయంత్రం తూం తెరిచారు. తూంలో నుంచి నీరు కాలువల గుండా పారుతున్నది. కొన్ని చోట్ల కాలువలు నీటి ప్రవా హానికి పగిలిపోయి అడవిలోకి ఎక్కడపడితే అక్కడ పోతుంది. ప్రాజెక్టులో నీరు 18 ఫీట్ల వరకు ఉంది. నీరు వదలడం వల్ల సుమారు 6 ఫీట్ల వరకు నీరు వృథాగా పోయింది. ఎండలు ఎక్కువగా ఉన్నందున పశువులకు నీళ్లు అవసరమవుతాయని ఉన్నతాధికారుల ఆదేశం మేర కు నీటిని విడుదల చేసినట్లు ఇరిగేషన్ అధికారులు తెలిపారు. ప్రస్తు తం తూంలో నుంచి నీరు ఆగడంలేదు. ప్రాజెక్టులో నుంచి నీరు పూర్తి గా పోయే అవకాశం ఉందని ఉద్దండాపూర్, గుండ్లమడు గుతండా, మైసమ్మతండాలోని గిరిజనులు అంటున్నారు. ఈ ప్రాజెక్టు లో నీరు ఉండడం వల్ల తమ పశువులకు ఎండాకాలంలో తాగడానికి ఉపయో గకరంగా ఉందని చెబుతున్నారు. ప్రాజెక్టులో నుంచి నీరు పూర్తిగా ఖాళీ అయితే పశువులకు తాగడానికి నీరు లేకుండా పోతుందని గిరిజనులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రెండు రోజులైనా ఆగని నీరు

శని,ఆదివారం నాడు కూడా తూంలో నుంచి నీరు వృథాగా పారు తోంది. నీటిని ఆపేందుకు ఇరిగేషన్ అధికారులు ఇసుక సంచులు వేస్తున్నా, ఆగడం లేదు. ఎక్కడో ఒక చోటు నుంచి నీరు వృథాగా పోతున్నది. ఉన్నతాధికారుల ఆదేశల మేరకు నీటిని వదలడం జరిగిం దని ఏఈ సాయి తెలిపారు. నీటిని ఆపేందుకు కృషి చేస్తున్నామని వివ రించారు. నీరు ఆగిపోయిన వెంటనే తూం మరమ్మత్తులు చేయిస్తామని తెలిపారు. ప్రస్తుతం 18 ఫీట్ల వరకు నీటి నిల్వలు ఉన్నాయన్నారు.

ప్రాజెక్టులో నుంచి నీరు వృథాగా పోతున్న దృశ్యం

కాల్వ పగిలి అడివిలోకి పారుతున్న నీరు

బంట్వారం, ఏప్రిల్ 20: కోట్‌పల్లి చెరువులో మూడు రోజులుగా జోరుగా మట్టి తవ్వకాలు సాగుతున్నాయి. చెరువులో నల్లని సారవం తమైన మట్టి ఉండడంతో కొందరు తవ్వకాలు జరిపి తమ పంట పొలాలకు తరలిస్తున్నారు. ఒక హిటాచీ, ఐదు టిప్పర్లతో తవ్వకాలు చేప ట్టారు. అయితే ఈ మట్టి తవ్వకాలకు సంబం ధిత నీటి పారుదల అధికారుల అనుమతులు ఉన్నాయో లేవో అనే సందేహాలను స్థానిక ప్రజ లు వ్యక్తం చేస్తున్నారు. అధికారులు దీనిపై దృష్టి పెట్టాలని ప్రజలు కోరుతున్నారు.

వడగండ్లతో.. కడగండ్లు

పెద్దేముల్, ఏప్రిల్ 20: మండల పరిధి లోని మంబాపూర్ జనగాం, దుగ్గాపూర్ గ్రామాల్లో వరి ఎక్కువగా పండిస్తారు. సు మారు మూడు గ్రామాల్లో కలిపి 2 వేల ఎకరాల పై చిలుకు వరి సాగు చేస్తారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఒక వారం రోజుల్లో చేతికి వస్తది అన్న సమ యంలో వడగండ్ల వర్షం రైతుల పాలిట శాపంగా మారింది. వరి కంకులకు ఉన్న గింజలన్నీ రాలి నేలపాలయ్యాయి. దీంతో వరి రైతులు దిక్కు తోచని పరిస్థితుల్లో పడి పోయారు. ప్రభుత్వం నష్టపరిహారం చెల్లిం చి ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు.


మర్పల్లి, ఏప్రిల్ 20: అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని స్పీకర్ ప్రసాద్ కుమార్ అన్నారు.. ఆదివారం మండలంలోని పంచలింగాల్ గ్రామంలో గ్రంథాలయ సంస్థ జిల్లా మాజీ చైర్మన్ కొండల్‌రెడ్డి, మండల నాయకులతో కలిసి అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్క రించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ దళితుల జీవి తాలను మెరుగుపరిచేందుకు కృషిచేసి వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన మహనీయుడని కొనియాడారు. దేశంలోని పేదలు, అట్టడుగు వర్గాల కోసం పోరాడిన వ్యక్తి అని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు రాములు యాదవ్, సురేశ్ యాదవ్, మల్లే యాదవ్, ఎం సురేశ్, అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

బంట్వారం, ఏప్రిల్ 20 : ఈ నెల 21 వ తేదీ సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఇందుకు విని యోగదా రులు సహకరించాలని డీఈ భాను ప్రసాద్ ఆదివారం ఒక ప్రకటనలో తెలియజేశారు. మండలంలోని 33//11కేవీ బంట్వారం, తొరుమామిడి సబ్‌స్టేషన్లలో మేంటనెన్స్ నేపథ్యం లో విద్యుత్ అంతరాయం ఉంటుందన్నారు.

ముందస్తు జాగ్రత్తలతో అగ్నిప్రమాదాల నివారణ

బహుమతులు పొందిన విద్యార్థులతో తహసీల్దార్ ఆనంద్‌రావు

పరిగి, ఏప్రిల్ 20 : అగ్నిప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని పరిగి తహసీల్దార్ ఆనంద్‌రావు సూచించారు. అగ్నిమాపక వారోత్సవాల ముగింపు సందర్భంగా ఆదివారం పరిగిలోని అగ్నిమాపక కేంద్రం ఆవరణలో ఏర్పాటుచేసిన ఫైర్ ఎగ్జిబిషన్‌ను ఆయన తిల కించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ ఎక్కడ అగ్నిప్రమాదం జరిగినా వెంటనే అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించాలన్నారు. అగ్నిమాపక యంత్రం వచ్చేలోపు మంటలను సాధ్యమైనంత ఆర్పేందుకు ప్రయత్నించాలని చెప్పారు. అగ్నిప్రమాదాలు జరగ కుండా ముందస్తు చర్యలు తీసుకోవడం ఎంతో ముఖ్యమైందని తహసీల్దార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా అగ్నిప్రమాదాల నివారణపై నిర్వహించిన పరీక్షలో ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులకు తహసీల్దార్ బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఫైర్ ఆఫీసర్ సేవ్యానాయక్, సిబ్బంది చంద్రమోహన్, క్రిష్ణారెడ్డి, పాండు, ఆంజనేయులు, రఘురాంరెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

PUBLIC CAUTION NOTICE

The General Public hereby informed that my Client **Smt. Korampally Bhagatath Geetha,** W/o. Mr. K.V. Brahmam, aged about: 49 years, Occ: Software Engineer, R/o. H.No. 12-1-331/125B, Datreya COlony, Asif Nagar, Hyderabad, presently R/o. 5102, Darnell ST, Houston, Texas-77090, U.S.A., rep through her father Sri. Thummidi Veerabhadra Rao, S/o. Narayana Murthy, R/o. Flat. No. 101, HSR Elegance, Vivek Nagar, Chikkadaipally, Musheerabad, Hyderabad, entered Agreement of Sale on 19-03-2025 with **Smt. Nallabolu Ramulamma,** W/o. N. Chandra Shekar Reddy, aged about: 55 years, Occ: Govt Employee, R/o. H.No. 8-4-17/34, Sairam Nagar Colony, Champapet, Saroornagar, Ranga Reddy District, Adhaar Card No. 5456 2662 4118, to purchased the land admeasuring in Sy. No. 82/2/1, for Extent of Ac. 2-00 gts., under Vide Khata No. 63504, Pass Book No. T05020068192, and the same is situated at, Murtharajpally, Amangal Village and Mandal, Ranga Reddy District, bounded by, North: Land of Sonyiamma, South: Land of Rameshwaramma, East: Land of Rameshwaramma, West: 33 feet Naksha Road, and paid Advance Sale Consideration. If any person/s having any objections for the above said sale transaction may approach the under signed with relevant documents within 7 days failing, which my client will complete the Sale Transaction.

Sd/- **P. SRIKANTH REDDY**
Advocate
Ph: 9492028755
Date: 20-04-2025

కొత్త సీసీ రోడ్డుపై దుమ్ముతో ఇబ్బందులు

ఇటీవల వేసిన సీసీ రోడ్డుపై దుమ్ము

పరిగి, ఏప్రిల్ 20: కొత్తగా సీసీ రోడ్డు వేశా రంటే తమ ఇబ్బం దులు తొలగిపోయాయని అందరూ సంతోషంగా ఫీలవుతారు. అలాం టిది సీసీ రోడ్డు వేసిన తర్వాత దుమ్ముతో వేగ లేకపో తు న్నామని పరిగి పట్టణంలోని 15వ వార్డు ప్రజలు వాపోతు న్నారు. 15వ వార్డు పరిధిలో బొడ్రాయి సమీపంలో నుంచి మార్కెట్ రోడ్డులో సుమారు రూ.10లక్షలు వ్యయం చేసి సీసీ రోడ్డు నిర్మాణం చేపట్టారు. గతంలో గల సీసీ రోడ్డుపై మళ్లీ రోడ్డు వేయ డంతో మరింత సౌకర్యవంతంగా మారుతుం దని కాలనీవా సులందరు ఆశించారు. రోడ్డు వేసిన కాంట్రాక్టరు ఆ తర్వాత సరిగ్గా నీరు పట్టకున్నా రోడ్డు పక్కన ఉన్నవారే నీరు పోశారు. సీసీ రోడ్డు వేసిన తర్వాత కనీసం 20 రోజులు నీరు పడితే మన్నికగా ఉంటుంది. కానీ కాంట్రాక్టర్ సరిగ్గా నీరు పట్టలేదని కాలనీవాసులు తెలిపారు. దీంతో ఈ రోడ్డు పై నుంచి వాహ నాలు వెళ్లే సమయంలో దుమ్ము వస్తుం దని, తద్వారా ఆ దుమ్మంతా తమ ఇళ్లలోకి వస్తుందని కాలనీ వారు పేర్కొన్నారు. ఇదేమిటని ఆశ్చర్యపోవడం కాలనీ వారి వంతైంది. సీసీ రోడ్డు వేసి నెల రోజులు తిరక్కముందే తమకు ఈ దుమ్ముతో ఇబ్బం దులు పడలేకపోతున్నామని పేర్కొంటు న్నారు. రోడ్లు వేసే సమయంలో సంబంధిత ఇంజనీరింగ్ విభా గం అధికారులు దగ్గర ఉండకుండా ఇష్టానుసారంగా రోడ్లు వేయించడం వల్లే ఈ సమస్య ఉత్పన్నమవుతుందని మండిపడు తున్నారు. నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే ఇలాంటివి ఉత్పన్నం కావన్నారు. ఈ విషయమై సంబంధిత ఇంజనీరింగ్ అధికారు లకు విన్నవించినా సరైన స్పందన లేదన్నారు. ఇప్పటికైనా అధి కారులు స్పందించి రోడ్డు బాగు చేయించి తమకు దుమ్ము బాధ నుంచి విముక్తి కల్పించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ అశోక్ కోరారు.